తెలుగు దినపత్రిక
ప్రభాత
jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 89
పేజీలు : 6
వెల : 4
మల్కాజిగిరి
గురువారం, 12-10-2023

విలేకర్లు కావలెను
జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్ లో నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు.. కథనాలు...
ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా?
మీ కలాలకు పదును పెట్టండి....
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com
9391 544 889 call me

## ఇక కనీస వేతనం 26 వేలు



**న్యూఢిల్లీ, అక్టోబరు 11 :**

వచ్చే ఏడాది దేశంలో లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. ఈ స్థితిలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను ఆదుకోవాలన్న చిరకాల డిమాండ్ అయిన తదుపరి వేతన సంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని భావిస్తున్నారుజీతాల పెంపు కోసం ఉద్యోగులు 10 ఏళ్లు వేచి ఉండాల్సిన అవసరం లేదని ప్రభుత్వం పేర్కొంది. వారి పనితీరు ఆధారంగా ప్రతి సంవత్సరం వారి వేతనాన్ని సవరించాలి. దీన్ని 7వ వేతన సంఘంలోనే సిఫార్సు చేసింది. వేతనాల పెంపునకు వేతన కమిటీ వేయాల్సిన అవసరం లేదని కూడా చెబుతున్నారు. ఈ అంశాలన్నింటినీ దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం కొత్త మార్గాన్ని ప్లాన్ చేస్తోందని కూడా అంటున్నారు. అయితే మిగతా 2 లో

## హమాస్‌పై ఇజ్రాయెల్ పైచేయి




**ఇజ్రాయెల్ అక్టోబర్ 11**

ఇజ్రాయెల్‌హమాస్ యుద్ధం ఐదో రోజుకు చేరుకుంది. అక్టోబర్ 6న ప్రారంభమైన ఈ యుద్ధంలో హమాస్‌పై ఇజ్రాయెల్ క్రమంగా పైచేయి సాధిస్తోంది. వారి ఆధీనంలో ఉన్న ప్రాంతాలను తిరిగి తమ ఆధీనంలోకి తీసుకుంటోంది. తాజాగా గాజా సరిహద్దులోని దక్షిణ ఇజ్రాయెల్‌ను హమాస్ ఉగ్రవాదుల నుంచి తిరిగి స్వాధీనం చేసుకున్నట్టు మిగతా 2 లో



## రాజాసింగ్ వ్యవహారం తేలేనా

**హైదరాబాద్, అక్టోబరు 11 :**

తెలంగాణలో ఎన్నికల షెడ్యూల్ వచ్చేసింది. కానీ బీజేపీ తమ ఎమ్మెల్యే రాజాసింగ్ పై సస్పెన్షన్ ఎత్తివేయలేదు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నుంచి గెలిచిన ఏకైక ఎమ్మెల్యే రాజాసింగ్ కు ఈసారి పోటీ చేసే ఛాన్స్ దక్కుతుందా? పార్టీ సస్పెన్షన్ వేటు తొలగిస్తుందా? లేదా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. వేటు ఇలాగే కొనసాగితే రాజాసింగ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది రాజకీయవర్గాల్లోనూ ఆసక్తికరంగా మారింది. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కరుడు గట్టిన హిందూత్వ వాదిగా వివాదాల్లో నిలుస్తూ ఉంటారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేసి గెలిచిన ఏకైక ఎమ్మెల్యే. పార్టీలో సీనియర్ నేతగా పేరు తెచ్చుకున్న రాజాసింగ్.. వివాదాస్పద వ్యాఖ్యల కారణంగా సస్పెన్షన్ వేటు ఎదుర్కొంటున్నారు. హైదరాబాద్‌లో మునావర్ ఫారూక్ షో ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఓ మిగతా 3 లో




# 15 నుంచి కేసీఆర్ మీటింగ్స్

**హైదరాబాద్, అక్టోబరు 11**

తెలంగాణ సీఎం కేసీఆర్ అనారోగ్యం నుంచి వేగంగా కోలుకుంటున్నారు. త్వరలోనే ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అనారోగ్యం నుంచి కోలుకుని ఎన్నికల ప్రచారం మొదలుపెట్టేందుకు ప్లాన్ చేశారు. ఈ మేరకు కేసీఆర్ ఎన్నికల ప్రచార షెడ్యూల్ ను బీఆర్ఎస్ విడుదల చేసింది. అక్టోబర్ 15న హుస్నాబాద్ నుంచి కేసీఆర్ ఎన్నికల శంఖారావం పూరించనున్నారు. నవంబర్ 9న కేసీఆర్ నామినేషన్ వేయనున్నారు. గజ్వేల్ లో మధ్యాహ్నం 1 2 గంటల మధ్య నామినేషన్, అదే రోజు మధ్యాహ్నం 2 3 గంటలకు కామారెడ్డిలో నామినేషన్ వేసిన అనంతరం సాయంత్రం 4 గంటలకు కామారెడ్డిలో కేసీఆర్ భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు.

### సీఎం కేసీఆర్ ప్రచార షెడ్యూల్..

అక్టోబర్ 15 హుస్నాబాద్
అక్టోబర్ 16 జనగాం, భువనగిరి
అక్టోబర్ 17 సిరిసిల్ల, సిద్దిపేట
అక్టోబర్ 18 జడ్చర్ల, మేడ్చల్
అక్టోబర్ 26 అచ్చంపేట, నాగర్‌కర్నూలు, మునుగోడు
అక్టోబర్ 27 పాలేరు, స్టేషన్ ఘన్‌పూర్
అక్టోబర్ 29 కోదాడ, తుంగతుర్తి, ఆలేరు
అక్టోబర్ 30 జుక్కల్, బాన్సువాడ, నారాయణ్‌ఖేడ్
అక్టోబర్ 31 హుజూర్‌నగర్, మిర్యాలగూడ, దేవరకొండ
నవంబర్ 01 సత్తుపల్లి, ఇల్లెందు
నవంబర్ 02 నిర్మల్, బాల్కొండ, ధర్మపురి
నవంబర్ 03 భైంసా (ముథోల్), ఆర్మూర్, కోరుట్ల
నవంబర్ 05 కొత్తగూడెం, ఖమ్మం
నవంబర్ 06 గద్వాల్, మఖ్తల్, నారాయణపేట
నవంబర్ 07 చెన్నూరు, మంథని, పెద్దపల్లి
నవంబర్ 08 సిర్పూర్, ఆసిఫాబాద్, బెల్లంపల్లి
నవంబర్ 09 గజ్వేల్ లో మధ్యాహ్నం 1, 2 మధ్య నామినేషన్
అదే రోజు మధ్యాహ్నం 2, 3 గంటలకు కామారెడ్డిలో నామినేషన్
సాయంత్రం 4 గంటలకు కామారెడ్డిలో కేసీఆర్ భారీ బహిరంగ సభ

## కృష్ణా జలాల వివాదం.. కొత్త ట్రిబ్యునల్
### ఎడారిగా మారనున్న సీమ

**తిరుపతి, అక్టోబరు 11**

రెండు తెలుగు రాష్ట్రాల నడుమ కృష్ణా జలాల పున:సమీక్షకు అంగీకారం తెలిపి బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్‌కు కొత్త నిబంధనల పరిశీలనా బాధ్యత అప్పగిస్తూ కేంద్ర క్యాబినెట్ తీర్మానించింది. ఈ నిర్ణయంతో సీమాంధ్ర సాగుకు సంకెళ్లు వెయ్యడమే అవుతుంది. ఇది ప్రధానంగా రాయలసీమపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని సాగునీటి రంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు. కృష్ణా జలాల పంపకం జరిగితే శ్రీశైలం కుడి కాలువ ద్వారా కర్నూలు జిల్లాలో గోరుకల్లు 10 టీఎంసీలు, అవుకు 3 టీఎంసీలు, వెలుగోడు జలాశయం 16 టీఎంసీలు, బ్రహ్మంగారి మఠం 17 టీఎంసీలు, ఎస్ ఆర్ 11.8 టీఎంసీలు, ఎస్ ఆర్ 22.27 టీఎంసీలు. కడప జిల్లాలో గండికోట 26 టీఎంసీలు, చిత్రావతి, మైలవరం, పైడిపాలెం, వంటి రిజర్వాయర్లకు చుక్క నీరు రాదు. ఈ రిజర్వాయర్లకు నీరు రాకపోతే కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల్లో ఆయకట్టు ఎడారిగా మారనున్నది. లక్షల ఎకరాలు బీడు భూములుగా మారనున్నాయి. రాయలసీమ వాసులకు గుక్కెడు మంచినీరు దొరకడం కూడా కష్టం కాబచావత్, బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునళ్లు ఉమ్మడి రాష్ట్రానికి కేటాయించిన కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెరి సగం పంచాలని తెలంగాణ సీఎం కేసీఆర్ చేస్తున్న వాదనకు అనుగుణంగానే కేంద్రం నిర్ణయం తీసుకుని ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలను పాతరేశారు.కేంద్రంలోని బీజేపీ మిగతా 2 లో



## కూకట్ పల్లి సీటు మరీ హాట్

**హైదరాబాద్, అక్టోబరు 11**

దరాబాద్ జిల్లాలో కీలక నియోజకవర్గమైన కూకట్ పల్లి టికెట్ కోసం కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల మధ్య గట్టిపోటీ నెలకొంది. సెటిలర్స్ ప్రభావం ఎక్కువగా ఉంటే కూకట్ పల్లి టికెట్ కోసం నేతలు పోటీ పడుతున్నారు. తెలంగాణలో ఎన్నికల హడావుడి మొదలైంది. ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం నవంబర్ 30న పోలింగ్ అంటూ షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో ప్రధాన పార్టీలన్నీ ఎన్నికలకు సన్నద్ధమవుతున్నాయి. ఇప్పటికే అధికార బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల జాబితాను విడుదల చేయగా కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల జాబితాపై కసరత్తు చేస్తున్నాయి.హైదరాబాద్ జిల్లాలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కీలక నియోజికవర్గం అయిన కూకట్ పల్లిలో కాంగ్రెస్, బీజేపీలో మిగతా 4 లో



## అచ్చంపేట గడ్డా.. ఘవ్వల అడ్డా

4 లో

## రెండేళ్లుగా వర్కింగ్ ఛార్జీలు పెండింగ్

**విజయవాడ, అక్టోబరు 11**

ధాన్యం వర్కింగ్ అనుమతులకు అవసరమైన బ్యాంక్ గ్యారెంటీలు చూపడం రైస్ మిల్లర్లకు కష్టంగా మారింది. రెండు ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి వర్కింగ్ ఛార్జీలు ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టడమే ఇందుకు కారణం. దీంతో, 202324 వ్యవసాయ సీజన్లో పండిన ధాన్యం సేకరణ ప్రణాళిక అమలు ప్రశ్నార్థకంగా మారింది. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వం ఆర్‌బికెల ద్వారా సేకరించిన ధాన్యాన్ని సమీపంలోని రైస్ మిల్లుల్లో మరపట్టి గోదాములకు తరలిస్తోంది. ఒక ఎసికె (29 వేల కిలోలు) ధాన్యం మరపట్టినందుకు రూ.4 వేలు, సార్టెక్స్ (మట్టి, నూకలు) తొలగించినందుకు రూ.25 వేలు, ఈ మొత్తం బియ్యం ఒక కిలోమీటరు ట్రాన్స్‌పోర్టేషన్‌కు రూ.250 చొప్పున ఛార్జీలను ప్రభుత్వం రైస్ మిల్లర్లకు చెల్లించాల్సి ఉంది. 202223 సీజన్‌కు మిగతా 4 లో

jayabheridaily.com
ప్రభాత జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఇక కనీస వేతనం 26 వేలు

ఎలాంటి ప్రణాళిక సిద్ధం చేశారనే దానిపై ఇంకా సమాచారం లేదు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు కొన్ని రోజులుగా ప్రభుత్వానికి కొన్ని డిమాండ్లు సమర్పిస్తున్నారు. వీటిలో ముఖ్యమైనవి కరోనా కాలంలో నిలిపివేసిన గ్రాట్యుటీ, పాత పెన్షన్ పథకాన్ని తిరిగి అమలు చేయడం, 8వ పే కమిషన్ ఏర్పాటు. ఈ క్రమంలోనే ఇటీవల 8వ వేతన సంఘం గురించి చాలా వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. త్వరలోనే 8వ వేతన సంఘం అమలు..? కొత్త వేతన సంఘం అమల్లోకి వస్తే ఉద్యోగుల వేతనాలు ఎంత పెరుగుతాయి? ఇలాంటి అనేక సందేహాలు ఉద్యోగుల్లో తలెత్తుతున్నాయి. కొత్త పే కమిషన్ అమలులోకి వచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కనీస బేసిక్ వేతనం సవరించబడుతుంది . తదుపరి వేతన సంఘం ఏర్పాటుపై ప్రభుత్వానికి ఇంకా ఆలోచన లేదని ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి పార్లమెంట్ సమావేశంలో స్పష్టం చేశారు. అయితే ప్రభుత్వం ఈ వైఖరి మారవచ్చని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. ఆర్థికవేత్తల ఈ వాదనకు ఒక ముఖ్యమైన కారణం కూడా ఉంది.ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు జూలై 2023 డీఏ పెంపు నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారు. ఈసారి డీఏ 3శాతం పెరుగుతుందని కొందరు, 4 శాతం పెంపు ఉంటుందని మరికొందరు చెబుతున్నారు. కానీ ధరల పెరుగుదలకు ప్రాతిపదికగా ఉన్న ఏఐసీపీఐ ఇండెక్స్‌ను పరిశీలిస్తే.. 4 శాతం మేర ధరలు పెరుగుతాయని చెబుతున్నారు. గ్రాట్యుటీని 4శాతం పెంచితే, ఉద్యోగుల మొత్తం డీఏ 46శాతానికి పెరుగుతుంది. ఆ తర్వాత జనవరి 2024 నాటికి మళ్లీ డీఏ 4 శాతం పెరిగితే ఉద్యోగి గ్రాట్యుటీ 50 శాతానికి చేరుతుంది.డియర్‌నెస్ అలవెన్స్ 50శాతానికి చేరుకుంటే, దాని మొత్తం బేసిక్ పేకి జతచేస్తారు. మళ్ళీ లోటు భత్యం సున్నా నుండి తిరిగి లెక్కించబడుతుంది. అయితే, అటువంటి వేతన సవరణ కోసం కొత్త పే కమిషన్‌ను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అందుచేత వచ్చే ఏడాదిలోగా దీనికి సంబంధించి ప్రభుత్వం ప్రకటన విడుదల చేయనుంది. ఇంకా, ఉద్యోగుల ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌లో మార్పులు చేయడం ద్వారా వేతన సవరణ కూడా చేయవచ్చు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ 2.57 శాతంగా ఉంది. దీని ప్రకారం కేంద్ర ఉద్యోగుల కనీస మూల వేతనం రూ.18,000. ఫిట్ మెంట్ ఫ్యాక్టర్‌ను 3.68 శాతానికి పెంచాలన్న డిమాండ్ ఉంది. ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌ను పెంచితే కనీస మూల వేతనం 44 శాతం పెరుగుతుంది. అంటే కనీస వేతనం రూ.18,000 నుంచి రూ.26,000కి పెరగనుంది.

## హమాస్‌పై ఇజ్రాయెల్ పైచేయి

ఇజ్రాయెల్ రక్షణ శాఖ తాజాగా ప్రకటించింది. అంతే కాకుండా ఆ ప్రాంతంలోని అనేక ప్రదేశాలు, రహదారులను కూడా తమ నియంత్రణలోకి తెచ్చుకున్నట్లు సైన్యం వెల్లడించింది.ఇజ్రాయెల్‌పై పాలస్తీనా ఉగ్రవాద సంస్థ హమాస్ గత శనివారం మెరుపు దాడికి దిగిన విషయం తెలిసిందే. దీంతో ఇజ్రాయెల్ సైతం హమాస్‌పై యుద్ధం ప్రకటించింది. దీంతో దాడులు, ప్రతి దాడులతో రెండు దేశాల భూభాగాలు దద్దరిల్లుతున్నాయి. ఇరు దేశాల్లో వీధులు రక్తంతో తడిసిపోయాయి. గత ఐదు రోజుల్లో దాదాపు 3,500 మంది ప్రాణాలు కోల్పోయారు. ఎక్కడ చూసిన గుట్టలు గుట్టలుగా పడి ఉన్న మృతదేహాలతో రెండు ప్రాంతాలు భయానకంగా మారిపోయాయి. క్షతగాత్రుల రోదనలతో యుద్ధ ప్రాంతాలు హృదయవిదారకంగా దర్శనమిస్తున్నాయి. అయినా ఇజ్రాయెల్, హమాస్ వెనక్కి తగ్గడం లేదు. హమాస్ దాడులను ఇజ్రాయెల్ ధీటుగా ఎదుర్కొంటోంది. ఈ మేరకు వైమానిక దాడులను కొనసాగిస్తోంది. మరోవైపు హమాస్ మిలిటెంట్ల ఆధీనంలో ఉన్న గాజాపై దాడులను ఉధృతం చేయడానికి సిద్ధమవుతోంది. ఇజ్రాయెల్ సైన్యం దక్షిణ ఇజ్రాయెల్‌లో తన సభ్యులను సమీకరిస్తోంది. భారీ సైనిక సామగ్రితో పాటు రిజర్వ్ దళాలకు చెందిన మరింత మందిని రంగంలోకి దింపుతోంది.తమ భూభాగంలోకి చొరబడిన హమాస్ బలగాలను ఇజ్రాయెల్ సైన్యం మట్టుపెట్టే పనిలో పడింది. ఇప్పటి వరకు దాదాపు 1,500 మంది హమాస్ మిలిటెంట్లను హతమార్చినట్టు ఇజ్రాయెల్ మంగళవారం వెల్లడించింది. తమ భూభాగంలోని వివిధ ప్రాంతాల్లో వారి మృతదేహాలను గుర్తించామని పేర్కొంది. సరిహద్దుల్లోని తమ భూభాగాన్ని తిరిగి నియంత్రణలోకి తీసుకొన్నామని తెలిపింది. మరోవైపు, గాజా వైపు నుంచి సరిహద్దులవైపు ఎవరొచ్చినా కాల్చివేయాలని తమ బలగాలకు ఇజ్రాయెల్ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ఇజ్రాయెల్‌లో హమాస్ మిలిటెంట్లు నర మేధం సృష్టిస్తున్నారు. పసిపిల్లలపై కూడా వారు కనికరం చూపించడం లేదు. కెఫర్ అజా కిబుట్‌జ్‌లో 40 మంది చిన్నారుల మృతదేహాలను గుర్తించినట్టు ఇజ్రాయెల్ అధికారులు తెలిపారు.వాటిలో కొన్నింటికి తలలు లేవని పేర్కొన్నారు. కాగా హమాస్ దాడుల వెనుక తమ ప్రమేయం లేదని ఇరాన్ తెలిపింది. ఈ మేరకు ఇరాన్ సుప్రీం లీడర్ అయాతుల్లా అలీ ఖమేనీ వెల్లడించారు.

## ఎడారిగా మారనున్న సీమ

ప్రభుత్వం అన్ని అంశాల్లో ఆంధ్రప్రదేశ్‌కు అడుగడుగునా అన్యాయం చేస్తూనే వున్నది. ఒక పక్కన విభజన హామీలు. ప్రత్యేక హోదాకు పంగనామాలు పెట్టగా, ఇప్పుడు తెలంగాణలో జరగనున్న ఎన్నికల్లో ప్రయోజనం పొందేందుకు నీటి వాటాల పునఃసమీక్షతో ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలకు బీటలు బారుస్తుంది. ప్రధానంగా ఇది రాయలసీమ సాగునీటి అవసరాల హక్కులను కాలరాయడమే అవుతుంది. కర్నాటక ఎన్నికలలో లబ్ధి పొందటానికి తుంగభద్ర డ్యామ్ పై భాగంలో నిర్మిస్తున్న ఎగువభద్రను జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించడమే కాకుండా బడ్జెట్లో రూ. 5,300కోట్లు కేటాయించింది కేంద్రం. ఎగువభద్ర మొదటి రెండు దశల్లో 48 టీఎంసీల నీటిని తుంగభద్రకు రాకముందే మళ్లిస్తున్నారు .కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ద్వారా రాయలసీమ ప్రయోజనాలు పూర్తిగా ప్రమాదంలో పడినట్లే. కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రానికి కృష్ణా జలాల్లో సగం వాటా కావాలన్న కేసీఆర్ డిమాండ్‌పై జగన్ అభ్యంతరం వ్యక్తం చేయలేదు. ఏపీ, తెలంగాణ మధ్య 811 టీఎంసీలలో 512, 299 టీఎంసీల వాటా మాత్రమే ఉందంటూ బచావత్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాలు అమలు కావాల్సిందేనని పట్టు బట్టనూ లేదు. కృష్ణా నదీ జలాలకు సంబంధించి కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలను కలిపి కాకుండా కేవలం ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు ప్రత్యేకంగా ట్రిబ్యునల్ ఎలా వేస్తారంటూ జగన్ అభ్యంతరమూ వ్యక్తం చేయలేదు. ట్రిబ్యునల్ వేయడం వల్ల ఎదురయ్యే సమస్యలనూ ప్రస్తావించలేదు. నదీ పరీవాహక ప్రాంతంలో నిర్మించిన ప్రాజెక్టులకే కేటాయింపులు పరిమితం చేయాలన్న కేసీఆర్ వాదనకూ జగన్ అభ్యంతరం వ్యక్తం చేయలేదు. ఈ నెల 4వ తేదీన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో అపెక్స్ కౌన్సిల్‌లో కొత్త ట్రిబ్యునల్ వేయాలన్న కేసీఆర్ డిమాండ్ మేరకు బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కు తెలుగు రాష్ట్రాల నదీ జలాల పంపకాల బాధ్యతను అప్పగించామని కేబినెట్ నోట్‌లో కేంద్రం స్పష్టంగా పేర్కొంది. కృష్ణా జలాలపై కేంద్రం జారీ చేసిన గెజిట్ రాష్ట్రానికి గొడ్డలి వేటేనని కేంద్రం ఇచ్చిన గెజిట్ అమలైతే మొత్తంగా 30 లక్షల ఎకరాలకు శాశ్వతంగా చుక్కనీరు అందకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు. బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 811 టీఎంసీల నీటిలో ఆంధ్రప్రదేశ్ వాటా 512 టీఎంసీలు. అనేక ఏళ్లుగా వాడుకుంటున్న హక్కు పున:సమీక్షకు సిద్ధం కావడం స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమే. తెలంగాణలో చట్ట విరుద్ధంగా 299 టీఎంసీల నిలువతో నిర్మిస్తున్న ప్రాజెక్టులకు చట్టబద్ధత కల్పించి, రానున్న ఎన్నికల్లో తెలంగాణలో ప్రయోజనం పొందేందుకు కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. దీనివల్ల దిగువ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లో సాగుకు సంకెళ్లు పడనున్నాయి. నాగార్జునసాగర్ కుడి, ఎడమ కాలువల కింద మొత్తంగా 30 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు లేక ఎడారిగా మారే ప్రమాదముంది.2014 పునర్విభజన చట్టంలో ఆమోదించిన అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా రాష్ట్ర ప్రయోజనాలకు పంగనామాలు పెడుతూ తెలంగాణ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బీజేపీ బరితెగించింది. జగన్ రెడ్డికి తన రాజకీయ ప్రయోజనాలు తప్ప,రాష్ట్ర ప్రయోజనాలు పట్టడంలేదు. విభజన చట్టాన్ని తుంగలో తొక్కి, బచావత్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును దిక్కరిస్తూ ఏక పక్షంగా కృష్ణాజలాలు పంపిణీకి కేంద్రం నిర్ణయం తీసుకోవడం అసంబద్ధమైనదే కాదు రాజ్యాంగ వ్యతిరేకం కూడా. కృష్ణా జలాల్లో పెంపకానికి కేంద్రం నిర్ణయం తీసుకొంటే జగన్ ఎందుకు మాట్లాడరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జగన్ తెలంగాణలో వున్న తన ఆస్తులు కాపాడుకునేందుకే రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతీస్తున్నారని విమర్శిస్తున్నారు. కృష్ణా జలాల అంశంలో సీఎం జగన్ రెడ్డి బాధ్యత లేకుండా ఉదాశీనంగా వ్యవహరిస్తున్నారు. కేసీఆర్ నిర్మించిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అమలులోనికి వస్తే తనకు రాజకీయ జన్మనిచ్చిన రాయలసీమకు ఉరి బిగించబోతుందన్న ఆలోచన చెయ్యకుండా, 2016లో జరిగిన తొలి అపెక్స్ కౌన్సిల్ తీర్మానాన్ని గుర్తు చేయకుండా జగన్ రెడ్డి తన రాజకీయ ప్రయోజనాల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలను తాకట్టు పెట్టారు. జలాల పంపిణీ బాధ్యతను కూడా కొత్తగా దానికెలా అప్పగిస్తారు? రాష్ట్రానికి శరాఘాతం లాంటి నిర్ణయాలను కేంద్రం తీసుకుంటున్నా ముఖ్యమంత్రి జగన్ ఎందుకు మౌనంగా ఉండటంలో ఆంతర్యం ఏమిటి?

# ముదిరాజ్ ఆత్మగౌరవ సభ బిజెపి పార్టీకి ఒక వరం

**జయభేరి, హైదరాబాద్ :**

ఆదివారం నాడు ముదిరాజ్ ఐక్య సంఘాల ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన ముదిరాజ్ ఆత్మగౌరవ సభకు లక్షలాది ముదిరాజులు వచ్చి రాజ్యాధికారం ఏ లక్ష్యంగా "ఓట్లు మావే...సీట్లు మావే" అనే నినాదంతో వచ్చే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలకు సవాల్ విసిరారు. అయితే ముదిరాజుల ఓట్లన్నీ ఏ పార్టీకి లబ్ధి చేకూరుతాయో రాబోయే ఎన్నికల ఫలితాల్లో తెలుస్తుంది.

**రాష్ట్ర జనాభాలో ముదిరాజుల ప్రస్థానం**

2014 ఆగస్టులో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన సమగ్ర కుటుంబ సర్వే లెక్కల ప్రకారం రాష్ట్ర జనాభాలో ముదిరాజులు 14% ఉన్నట్లు తెలుపుతున్నాయి. అంటే రాష్ట్ర జనాభాలో ముదిరాజులు 56 లక్షలు ఈ లెక్కల ప్రకారం మొత్తం రాష్ట్ర జనాభాలో సింహభాగం ముదిరాజులే ఉన్నారు. కానీ రాజ్యాధికారానికి వచ్చేసరికి ముదిరాజులు కింది నుంచి మొదటి వరుసలో ఉన్నారు. దీంతో పాటుగా రాష్ట్రంలో అత్యధిక పేద కుటుంబాలు ఉన్న సామాజిక వర్గం ముదిరాజులే. విద్య, ఆర్థిక మరియు రాజకీయపరంగా ముదిరాజులు తరతరాలు నుండి అణచివేయబడుతున్నారు. రాష్ట్ర యూత్ జనాభాలో ముదిరాజ్ యువతే సింహభాగం. ఇదే ఇప్పుడు ముదిరాజ్ సామాజిక వర్గానికి ఒక పాజిటివ్ అంశంగా మారనున్నది. ఎందుకంటే గత కొంతకాలంగా మనం సోషల్ మీడియాను గమనించినట్లయితే మారుమూల ప్రాంతంలో జరిగిన ముదిరాజుల నిరసనలను తమ సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా ప్రపంచానికి తెలియజేస్తున్నారు. ఇలా సోషల్ మీడియాలో ఒక కూటమిగా ఏర్పడి తమ సమస్యలను అలాగే కొన్ని సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న రిజర్వేషన్ అంశాన్ని ప్రధాన అంశంగా సోషల్ మీడియాలో బాగా రోల్ చేస్తున్నారు. ఇలా ముదిరాజ్ యువత సోషల్ మీడియాలో చురుకుగా తమ తమ నిరసనలను ప్రపంచానికి తెలియజేయడంతో రాష్ట్రంలో ఉన్న ఇతర సామాజిక వర్గాలు కూడా చైతన్యంతో వారికి మద్దతు తెలుపుతూ నిరసనలో పాల్గొంటున్నారు.

**ముదిరాజులను విస్మరించిన కేసీఆర్:**

బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ గత నెలలో ప్రకటించిన 115 నియోజకవర్గాల అభ్యర్థి జాబితాలో ఒక్క ముదిరాజు కూడా చోటు దాక్కకపోవడంతో రాష్ట్రంలో ఉన్న ముదిరాజులందరూ బిఆర్ఎస్ పార్టీ పైన అలాగే కేసీఆర్ ప్రభుత్వం పైన పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతున్నారు. రాష్ట్ర జనాభాలో సింహభాగం ముదిరాజులే అని తెలిసి కూడా కేసీఆర్ ముదిరాజులకు ఒక్క సీటు కూడా ఇవ్వకపోవడంలో ఒక వ్యూహం ఉందని క్లియర్ గా అర్థమవుతున్నది. రాజకీయాల్లో చాణిక్యుడుగా పేరుందిన కేసీఆర్ కి ముదిరాజుల నుండి నష్టం వాటిల్లుతుందని తెలిసి కూడా ఒక్క సీటు కేటాయించకపోవడంలో పెద్ద కుట్ర కోణం దాగి ఉంది. రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద తలకాయలుగా పేరుందిన కెసిఆర్ హరీష్ రావు రేవంత్ రెడ్డి మొదలగు అగ్రకుల నాయకుల నియోజకవర్గం లో మెజారిటీ ఓట్లు ముదిరాజులవి ఉన్నాయి. కాబట్టి ముదిరాజులకు గనుక రాజ్యాధికారం లభిస్తే ఈ పెద్ద తలకాయల్లో చలనం ఉండదని గ్రహించి ముదిరాజులను రాజకీయంగా శాశ్వత బహిష్కరణ చేయాలని నిర్ణయించుకున్నట్లు క్లియర్గా అర్థమవుతున్నది.





**ఈటెల రాజేందర్ బాటలో ముదిరాజులు..**
**ఇదే బిజెపికి ఒక వరం**

ఆదివారం నాడు నిర్వహించిన ముదిరాజ్ ఆత్మగౌరవ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి పార్టీ ఎన్నికల కమిటీ చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ని రాష్ట్ర ముదిరాజులందరూ భవిష్యత్ తరాలకు ఒక దిక్సూచి భావించారు అందులో భాగంగానే కాబోయే సీఎం అంటూ నినాదాలతో పరేడ్ గ్రౌండ్స్ ను మారుమోగించారు. ముదిరాజులందరూ ఇష్టంగా పిలుచుకునే సర్కార్ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సైతం ఈటల రాజేందర్ బాటలో నడవడానికి సిద్ధంగా ఉన్నట్లు మొన్న షాద్నగర్లో జరిగిన పండుగ సాయన్న ముదిరాజ్ విగ్రహావిష్కరణలో ప్రకటించాడు.ఇలా రాష్ట్రంలో ఉన్న ముదిరాజులందరూ ఈటల తమ నాయకుడు అంటూ అభిమానాన్ని చాటుకుంటున్నారు ఇది బిజెపి పార్టీకి కచ్చితంగా మేలు జరుగుతుంది.



**రాష్ట్రంలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలపై బీసీ సమాజ్ సంస్థ జరిపిన లెక్కలు ఏం చెప్తున్నాయి**

సంగం సూర్యారావు ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన బీసీ సమాజ్ సంస్థ తెలిపిన లెక్కల ప్రకారం 45 నియోజకవర్గాల్లో ముదిరాజుల ఓట్లు గెలోపోటంలను నిర్ణయించే స్థాయిలో ఉన్నట్లు ఆ సంస్థ పేర్కొన్నది. అదేవిధంగా దాదాపు 15 నియోజకవర్గాల్లో ముదిరాజుల ఓట్లు ముదిరాజులు వేసుకున్న గెలుపు ఏకపక్షమే అవుతుందని పేర్కొన్నది.

**బిజెపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్ "హంగు" కామెంట్స్.**

బిజెపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్ మొన్న ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో ఏ పార్టీకి పూర్తి మెజారిటీ రాదని, హంగు పలితాలే వస్తాయని అప్పుడు బిజెపి పార్టీ ప్రధాన పాత్ర పోషిస్తుందని తెలిపాడు. ఈ వాక్యాలకు ప్రధాన కారణం రాష్ట్ర జనాభాలో అత్యధికంగా మన ముదురాజులందరూ బిజెపి వైపు మొగ్గు చూపుతున్నట్లు అన్ని సర్వేలు తెలుపుతున్నాయి. రాబోయే ఎన్నికల్లో ముదిరాజుల అందరూ బిజెపి పక్షాన నిలిచినట్లయితే రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు చోటు చేసుకుంటాయని అన్ని రాజకీయ పార్టీ నాయకులు విశ్లేషించుకుంటున్నారు. భారతదేశ సామాజిక విప్లవ పోరాట సృష్టికర్త జ్యోతిరావు పూలే ముదిరాజ్ పోరాట స్ఫూర్తితో రాజాధికారం ఏ లక్ష్యంగా "ఓట్లు మావే... సీట్లు మావే" అనే నినాదంతో రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ ని గద్దె దించడానికి సిద్ధంగా ఉన్నారు. ఇది ఈటల ద్వారా బిజెపి పార్టీకి ఒక వరంగా మారనున్నది.

# ఇదీ ఎక్సైజ్ శాఖ పనితీరు.. ఒక్క బెల్ట్ షాపుల్లేవ్

**జయభేరి, హైదరాబాద్ :**

ప్రభుత్వాలకు ఎక్కువగా ఆదాయం మద్యం నుంచే వస్తుంది. అందుకే ప్రజలకు ఎంత మద్యం తాగిస్తే అంత ఆదాయం అంటూ సంబంధిత మద్యం శాఖ వారు ఇష్టానుసారంగా మద్యాన్ని మద్యం షాపులతో అమ్మిస్తుంటారు. దానికి తోడు ప్రతి చిన్న పల్లెలో సైతం అనధికార బెల్టు షాపులు విచ్చలవిడిగా ఉంటాయి. ఆ బెల్టు షాపులు ఎక్కడున్నాయి, ఎవరు అమ్ముతున్నారనే విషయం ఎక్సైజ్ అధికారులకు తెలిసినా తమకేమి సంబంధం లేనట్టుగానే ఉంటారు. మంచినీళ్లు దొరకని గ్రామాల్లో కూడా బెల్టుషాపులు ఉంటాయనే సామెత గతంలోనే ఉంది. అలాంటిది అసలు తెలంగాణ పల్లెల్లో బెల్టుషాపులు ఉన్నాయా, లేదా అనే విషయాన్ని తెలుసుకోవడానికి యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ సమాచార హక్కు చట్టం ద్వారా ఎక్సైజ్ శాఖను ప్రశ్నించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో బెల్టు షాపులు ఉన్నాయా, లేవా ఒకవేళ బెల్టు షాపులు ఉంటే ఏఏ జిల్లాలలో ఎన్ని షాపులు ఉన్నాయి. ఇప్పటివరకు అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న ఎన్ని మద్యం షాపులపై రాష్ట్రవ్యాప్తంగా జరిమానా విధించారు. ఎన్ని షాపులను సీజ్ చేశారు తెలపగలరని ఆర్టీఐ ద్వారా దరఖాస్తు చేశామని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర తెలిపారు.





**రాష్ట్రంలో ఏ జిల్లాలో బెల్టుషాపుల్లేవ్..**

తాము అడిగిన ప్రశ్నకు ప్రతి జిల్లా ఎక్సైజ్ అధికారి సమాచారం పంపారు. రాష్ట్రంలోని పెద్దపల్లి, మహబూబ్ నగర్, వనపర్తి, భద్రాద్రి కొత్తగూడెం, సిద్ధిపేట, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లా, నాగర్ కర్నూల్, నిజామాబాద్, నారాయణపేట, మహబూబ్ నగర్, సూర్యాపేట, మెదక్, సంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి, సికింద్రాబాద్, నిర్మల్, లక్ష్మెట్టిపేట, మంచిర్యాల, వరంగల్ రూరల్, బెల్లంపల్లి, అదిలాబాద్, జగిత్యాల, భూపాలపల్లి జిల్లాలతో పాటు ఇతర ప్రాంతాల ఎక్సైజ్ అధికారులు తమ ప్రాంతంలో బెల్టులు నిర్వహించడం లేదు. ఎక్కడైనా బెల్టులు షాపులు ఉన్నాయని సమాచారం వస్తే కఠిన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎక్సైజ్ అధికారులు సమాచారం ఇచ్చారు.

**వేలాది మందిపై కేసు నమోదు చేసిన ఎక్సైజ్ శాఖ**

తెలంగాణ రాష్ట్రంలో బెల్ట్ షాపులు లేవని చెప్పిన తెలంగాణ ఎక్సైజ్ శాఖ కేసులు మాత్రం వేలల్లో నమోదు చేసినట్లు సమాచారం ఇచ్చింది. ఇంతమంది అక్రమంగా మద్యం అమ్ముతున్నారని తెలిసి దాడులు చేసి కేసులు నమోదు చేసిందా, లేదా టార్గెట్ కోసం కేసులు నమోదు చేసిందో మాత్రం అర్థమే కావడం లేదు. 2020 సంవత్సరంలో 2,762 కేసులు, 2021 సంవత్సరంలో 2,066 కేసులు, 2022 సంవత్సరంలో 1.742 కేసులు, 2023 సంవత్సరంలో జూలై 31వరకు 843 కేసులు నమోదు చేసినట్లు తెలిపింది. మొత్తం ఈ నాలుగేళ్లలో 7413 కేసులు రాష్ట్రంలో నమోదు చేసినట్లు సమాచార హక్కు చట్టం ద్వారా ఎక్సైజ్ శాఖ పిఐఓ సమాచారం ఇచ్చినట్లు సంస్థ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి తెలిపారు. ఇన్ని కేసులు ఎందుకు నమోదు చేశారో మాత్రం తెలపలేదని అన్నారు.

# అంతా ఎలక్షన్ స్టంట్ కోసమేనా..?

## ఆరాదీస్తే సొంత నిధులతో పనులు అంటున్న అధికార పార్టీ నేతలు
## మహిళా సంఘాల సభ్యులకు హెల్త్ కార్డులంటూ హామీలు


**జయభేరి, అక్టోబర్ 11:**

మేడ్చల్ నియోజకవర్గంలో ఎలక్షన్ స్టంట్ షూరు అయ్యింది. ఎలక్షన్ కోడ్ వచ్చినా ఓట్ల కోసమే మంత్రి మల్లారెడ్డి గ్రామాల్లో సొంత నిధులుతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని అంటున్న గ్రామస్తులు. గులాబీ పార్టీ నుంచి మేడ్చల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచి మంత్రి పదవి పొంది నాలుగున్నర ఏండ్లు పూర్తి అయ్యాయి. కానీ ఏ ఒక్క రోజు కూడా మంత్రి మల్లారెడ్డి గ్రామాల్లో పర్యటించి ప్రజలతో మాట్లాడి సమస్యలు పరిష్కరించింది లేదని ఎంత సేపు ప్రతి పక్షాలు ఇలా చేశాయి అలా చేశాయి కేవలం తెలంగాణలో మఖ్యమంత్రి కేసీఆర్ తోనే అభివృద్ధి సాధ్యం అంటూ సమావేశాల్లో మాట్లాడుతూ భజన చేస్తారని గ్రామస్తులు చెబుతున్నారు. గ్రామంలో ఆలయాలు, కుల సంఘాల భవనాలు, సీసీ రోడ్లు మాత్రమే ఉండవు కదా వాటితో పాటు మిగతా పనులు కూడా చేయాలని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి అభివృద్ధి పనులు చేస్తున్నారు ఇంకా ఏమి కావాలి అం టూ అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు అంటున్నారని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

**డబ్బులు, ప్రభుత్వ పథకాలు ఎరగా చూపి గులాబీ పార్టీలోకి ఆహ్వానాలు**

గ్రామల్లో ఇతర పార్టీల నుంచి గులాబి పార్టీల్లో చేరేందుకు డబ్బులు ఎరగా చూపి పార్టీలోకి ఆహ్వానిసున్నారని గ్రామస్తులు అంటున్నారు. అభివృద్ధి చూసి ఆకర్షిలై కాదు పార్టీలోకి వస్తే దళితబందు, గృహ లక్ష్మి పథకాలు ఇస్తామంటూ హామీలు చెప్తున్నారని ప్రభుత్వ పథకాలను తప్పుదోవ పట్టిస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇక అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, అధికార పార్టీ నాయకుల విషయం వస్తే మ రాత్రి మల్లారెడ్డి పర్యటనలో భాగంగా గ్రామంలోని సమస్యల గురించి వివరించడానికి వస్తే అడ్డుకుం టున్నారని తమ సమస్యల గిరించి చెప్పుకొనే అవకాశం లేకుండా చేస్తున్నారని మంత్రి మల్లారెడ్డి దగ్గర మెప్పు పొందేందుకే ఇలా చేస్తున్నారని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.







**ఉచిత హెల్త్ కార్డులు అంటూ మహిళా సంఘాల సభ్యులకు హామి**

గ్రామాల్లోని మహిళా సంఘాల నాయకులకు మంత్రి మల్లారెడ్డి వైద్య సంస్థల నుంచి ఉచిత హెల్త్ కార్డులు ఇస్తామంటూ తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ కార్డులు కావాలని సంప్రదింపులు చేసు న్నారు. నాలుగున్నరేండ్ల నుంచి గుర్తుకు రాని హెల్త్ కార్డులు ఇప్పుడు గుర్తుకు వచ్చాయా అని మహిళా సంఘల ఓట్ల కోసమే హామిలు అని మహిళా సంఘాల నాయకులు అంటున్నారు. తాను రాజకీయాల్లోకి వచ్చిందే ప్రజలకు సేవ చేయడానికి అని ఎప్పుడు చెప్తారు కానీ ఎక్కడా ప్రజా సేవ చేసింది లేదం టున్నారు. మంత్రి మల్లారెడ్డి పర్యటనలో గ్రామాల్లో నిరసన సెగలు తగులుతున్నాయి గ్రామస్తులు ప్రశ్నిస్తే కాంగ్రెస్ పార్టీ బీజేపీ పార్టీ వారిని వాళ్లని ఇక్కడి నుంచి పంపించి వేయమని అధికారులకు, నాయకులకు ఆదేశాలు ఇస్తున్నారని గడపగడపకు తిరిగి ఓట్లు అడిగినప్పుడు తెలియదా కాంగ్రెస్,బిజెపి అని ఇది ఎంతవరకు సమంజసం అని తాము ఓట్లు వేసి గెలిపించింది. ఇందు కోసమేనా అని ఆందోళన చెందుతున్నారు.

ప్రభాత జయభేరి
jayabheridaily.com



# దేశంలోనే ఒక ఐకాన్ గా తెలంగాణ రాష్ట్రం

## వెనుకబడ్డ రాష్ట్రాన్ని పది ఏళ్లలో అభివృద్ధి పథంలో ముందుకు నడిపించడం అంటే మాటలు కాదు

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ నియోజకవర్గం రామంతపూర్ డివిజన్ ఆత్మీయ సమ్మేళన సభ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎంఎల్ఏ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి. హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డి నగర్ లో బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ వేడుకకు ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎంఎల్ఏ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి హాజరై జెండా ఆవిష్కరించి... అక్కడి నుండి ర్యాలీగా వెళ్తూ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, మహిళలు బతుకమ్మ ఆట పాటలతో డప్పు వాయిద్యాల తో డివిజన్ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం రామంతపూర్ యాదవ్ సంఘం లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎంఎల్ఏ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి. రానున్న తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని తెలిపారు దీమ వ్యక్తం చేశారు. ఏ చిన్న జబ్బు చేసిన వైద్యం చేసుకోవాలంటే వేల రూపాయలు ఉండాల్సిందే. ఉప్పల్ నియోజకవర్గం లోని ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలను అందిస్తున్నాను అని తెలిపారు. పార్టీ నాయకులు కార్యకర్తలకే కాదు.. ఎవరికి ఆపద వచ్చినా ముందుకు వచ్చి అనేక ఆసుపత్రిలో వైద్యం అందేలా కావలసిన సౌకర్యాలను అందేలా చేస్తున్నానని తెలిపారు. ప్రత్యేకంగా BLR ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను నిర్వహిస్తూ ప్రజలకు మందులు కళ్లద్దాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. తెలంగాణ ప్రజలు మరోసారి కేసీఆర్ వైపే ఉన్నారని హర్షం వ్యక్తం చేశారు. ఆత్మగౌరవం అధికంగా ఉన్న తెలంగాణ ప్రజలు ఢిల్లీ బానిసలను, బానిసత్వం పార్టీలను అంగీకరించారు. ఎన్నికలు వస్తే ప్రజలు ఆగం కావద్దని తెలిపారు ఆలోచించి ఓటు వేయాలని తెలిపారు. వందేళ్ల ముందు చూపుతో ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాల వలన హైదరాబాద్ విశ్వ నగరంగా అవతరించి అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది అని తెలిపారు. వెనుకబడ్డ రాష్ట్రాన్ని పది ఏళ్లలో అభివృద్ధి పథంలో ముందుకు నడిపించడం అంటే మాటలు కాదు. కానీ ఆ అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపించారు కెసిఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అవతరించిన తర్వాత ఈ పది యెండ్లలో జరిగిన అభివృద్ధిని ఒక్కసారి చూస్తే







గత పాలకులు ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోక తప్పదనే చెప్పుకోవాలి అని తెలిపారు. అన్ని అన్ని వర్గాలకు చేరువయ్యేలా, వారి అవసరాలను తీర్చేలా పథకాలను ప్రవేశపెట్టడమే కాదు వాటిని సమర్థవంతంగా అమలు చేస్తూ KCR ముందుకు వెళ్తున్నారని అని ధీమా వ్యక్తం చేశారు. యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే టీ హబ్ లతో పాటే రాష్ట్రంలో నిరుపేదలకు 5 రూపాయలకే కడుపునిండా అన్నం పెట్టేలా క్యాంటీన్లను సీఎం కేసీఆర్ ఏర్పాటు చేశారు. రైతులకు పెట్టుబడి సాయం అందించడం లాంటి పథకాలతో దేశంలోనే అన్ని రాష్ట్రాలకు ఒక ఐకాన్ గా తెలంగాణ రాష్ట్రాన్ని నిలబెట్టడంలో కెసిఆర్ విజయవంతం అయ్యారని తెలిపారు.

తెలంగాణ బలం బలగం అంతా హైదరాబాదే రాష్ట్రం లో ఎక్కువ ఆదాయం వచ్చేది ఇక్కడి నుండే అందుకే కేటీఆర్ నేతృత్వంలో హైదరాబాద్ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారు. మెట్రో పూర్తి చేయడం ఔటర్ రింగ్ రోడ్డు అభివృద్ధితో పాటు లో కొత్తగా ఫ్లై ఓవర్లు అండర్ పాసుల నిర్మాణం ఐటి రంగాన్ని విస్తరించేలా కొత్తక్లస్టర్ల నిర్మాణం ఇలా చెప్పుకుంటూ పోతే అభివృద్ధిలో హైదరాబాదును ఒక కొత్త శాఖానికి కేసీఆర్ గారు తీసుకు వెళ్లారని తెలిపారు. అనంతరం హబ్సిగూడ డివిజన్ వివిధ పార్టీల నాయకులు, నాయకురాలు, ప్రజలు ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని భావించి బండారి లక్ష్మారెడ్డి గారి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. బండారి లక్ష్మారెడ్డి వారికి కండువ కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీ లో చేరిన టీడీపీ కోళ్ల రవికుమార్ గౌడ్

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ నియోజకవర్గ BRS పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మంత్రి హరీష్ క్యాంప్ కార్యాలయంలో కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీ లోకి ఆహ్వాణించినారు టీడీపీ చిలకనగర్ డివిజన్ ఇంచార్జ్ కోళ్ల రవికుమార్ గౌడ్ ను మంత్రి హరీష్ రావు. వీరు గత 30 సంవత్సరం నుండి టీడీపీ పార్టీకి సేవలు అందిస్తు కేసీఆర్ పాలన... సంక్షేమ పథకాలు... బీఎల్ఆర్ మీద నమ్మకం తో పార్టీ లోనికి వచ్చాము, బండారి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీ తో గెలిపించుకొని, మూడోసారి కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని అందం వెక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో పల్లె రాజకుమార్ గౌడ్ ఉప్పల్ మాజీ కౌన్సిలర్, టీడీపీ మాజీ కౌన్సిలర్, ఉప్పల్ టౌన్ ప్రెసిడెంట్ వీ యాదగిరి, టీడీపీ మాజీ కౌన్సిలర్, స్టేట్ ST సెల్ సెక్రటరీ బానోత్ గోవర్ధన్ నాయక్, బీజేపీ హబ్సిగూడ డివిజన్ జనరల్ సెక్రటరీ బానోత్ పందు నాయక్, చిల్కనగర్ డివిజన్ బీజేపీ నాయకులు ఓరుగంటి శ్రీనివాస్ గౌడ్, మాజీ కార్పొరేటర్ గోల్లూరి అంజయ్య, బద్రోద్దీన్, పిల్లి నాగరాజు, మోతె రఘు తిరుపతి రెడ్డి, కొత్త రామారావు, మహేష్, ధనపాల్ రెడ్డి, వరుణ్, మనీష్ తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీ లో భారీగా చేరికలు

## ఉప్పల్, హబ్సిగూడ డివిజన్ టీడీపి, బీజేపీ పార్టీ నాయకులు

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ నియోజకవర్గ BRS పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మంత్రి హరీష్ రావు క్యాంప్ కార్యాలయంలో మంత్రి కండువా కప్పి పార్టీ లోని హబ్సిగూడ మాజీ ఉప సర్పంచ్, టీడీపీ మాజీ కౌన్సిలర్, ఉప్పల్ టౌన్ ప్రెసిడెంట్ వీ. యాదగిరి, టీడీపీ మాజీ కౌన్సిలర్, స్టేట్ ST సెల్ సెక్రటరీ బానోత్ గోవర్ధన్ నాయక్, టీడీపీ చిలకనగర్ డివిజన్ ఇంచార్జ్ కోళ్ల రవి కుమార్ గౌడ్, బీజేపీ హబ్సిగూడ డివిజన్ జనరల్ సెక్రటరీ బానోత్ పందు నాయక్, చిల్కనగర్ డివిజన్ బీజేపీ నాయకులు ఓరుగంటి శ్రీనివాస్ గౌడ్ లను మంత్రి హరీష్ రావు బీఆర్ఎస్ పార్టీ లోకి ఆహ్వాణించినారు. వీరు గత 30 సంవత్సరం నుండి టీడీపీ పార్టీకి సేవలు అందిస్తు కేసీఆర్ పాలన, సంక్షేమ పథకాలు అందరికి అందుతున్నాయి. బీఎల్ఆర్ నమ్మకం తో పార్టీ లోనికి వచ్చాము, ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ





ఎంఎల్ఏ అభ్యర్థి బండారి లక్ష్మరెడ్డిని అత్యధిక మెజార్టీ తో గెలిపించుకొని, ముఖ్యమంత్రి కేసీఆర్ కి ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి పదవి కోసం భాగస్వామ్యం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె రాజకుమార్ గౌడ్ ఉప్పల్ మాజీ కౌన్సిలర్, మాజీ కార్పొరేటర్ గోల్లూరి అంజయ్య, బద్రోద్దీన్, పిల్లి నాగరాజు, మోతె రఘు తిరుపతి రెడ్డి, కొత్త రామారావు, మహేష్, ధనపాల్ రెడ్డి, వరుణ్, మనీష్ తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ స్థాయి క్రీడల పోటీల విజేతలకు పతకాల ప్రదానం

**జయభేరి, మేడిపల్లి :**

జాతీయస్థాయిలో వివిధ క్రీడ విభాగాల్లో పతకాలు పొందిన విజేతలకు మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సైదులు ముఖ్యఅతిథిగా వెళ్లి అకాడమిక్ హైట్స్ బచపన్ స్కూల్, బొడుప్పల్ బ్రాంచి విద్యార్థులకు పతకాలు ప్రదానం చేయడం జరిగింది. ప్రయత్నం చేసి ఓడిపోతే ఏదో ఒక రోజు కచ్చితంగా విజేతగా నిలుస్తారు. అసలు పోటీ చేయకపోతే విజయం రుచి/విలువ తెలియదు. విజేతలుగా ఎదిగిన వారందరూ ఓటమి బాటలో నుండి వచ్చిన వారే. ఒక చిరు నవ్వు వంద ప్రశ్నలకు సమాధానం, ఒక్క ప్రయత్నం ప్రపంచాన్ని జయించడానికి తొలిఅడుగు. అనే సందేశాన్ని చిన్నారులకు అందించి, శుభాకాంక్షలు తెలిపి, ఒలంపిక్ లాంటి క్రీడల్లో విజేతలుగా నిలవాలని దీవించి ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు, జాతీయ స్థాయిలో పోటీ పడేందుకు తోడ్పాటు అందిస్తున్న పాఠశాల యాజమాన్యానికి ధన్యవాదములు తెలపడం జరిగింది. అలాగే ప్రస్తుతం దేశాన్ని భయపెడుతున్న సైబర్ నేరాలను వివరించి, సైబర్ యోదులు గా మారడానికి పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అకాడమిక్ హైట్స్ బచ్పన్ స్కూల్స్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, డైరెక్టర్ కౌశిక్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ శ్రీమతి నళినిజయ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.





# గోరుకొత్తపల్లి తహసిల్దార్ కు శుభాకాంక్షలు

*జాతీయ మాల మానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెల్ల ప్రభాకర్*

**రేగొండ :**

జయశంకర్ జిల్లా లోని నూతనంగా ఏర్పడినటువంటి గోరుకొత్తపల్లి మండలం లో ఈ మధ్యకాలంలో పదవి బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ కుంభాల రవికుమార్ ని జాతీయ మాల మానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెల్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో తాసిల్దార్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెల్ల ప్రభాకర్ మాట్లాడుతూ... డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం గానే చిన్న రాష్ట్రాలుగా ఏర్పాటు చేయడం ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం నూతనంగా జిల్లాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో భాగంగానే నూతనంగా ఈ మధ్యకాలంలో తహసిల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది. గోరి కొత్తపల్లి మండలంలోని అన్ని గ్రామాల భూ సమస్యలు ఎన్ని ఉన్నా రైతులకు అందుబాటులో ఉండి వీలైన త్వరలో ప్రజల సమస్యలనుపరిష్కరించాలని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జయశంకర్ జిల్లా మాజీ అధ్యక్షులు పసుల అశోక్, రేగొండ మండల అధ్యక్షులు మండల తిరుపతి, గోరి కొత్తపల్లి మండల అధ్యక్షులు పసుల రాకేష్, జిల్లా నాయకులుపత్తి తిరుపతి, జిల్లా నాయకులు వేముల పవన్, పసుల శ్రీకాంత్, నేత చందు, నేత వెంకటేష్, నేత నవీన్, పసుల మొగిలి తదితరులు పాల్గొనడం జరిగింది.

# 18న సీఎం కేసీఆర్ సభ

## గుండ్లపోచంపల్లిలో సభ స్థలాన్ని పరిశీలించిన మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్..**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగడంతో అధికార పార్టీ బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ నియోజకవర్గాల్లో బహిరంగ సభలకు శ్రీకారం చుట్టనున్నారు.ఈ నేపథ్యంలో మేడ్చల్‌లో ఈ నెల 18న సీఎం కేసీఆర్ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. నియోజకవర్గ స్థాయిలో భారీగా నిర్వహించనున్న బహిరంగ సభకు మంత్రి మల్లారెడ్డి బీఆర్ఎస్ నేతలతో కలిసి బుధవారం స్థలాన్ని పరిశీలించారు.గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కుడివైపున ఉన్న ఖాళీ స్థలాన్ని పరిశీలించారు .44వ నంబర్ జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఈ మైదానం సభకు అన్ని విధాలుగా అనుకూలంగా ఉందని నిర్ణయించారు.బీఆ



ర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు సీఎం కేసీఆర్ సభ కీలకం కావడంతో సభను విజయవంతంగా



నిర్వహించేందుకు మంత్రి మల్లారెడ్డి, బీఆర్ఎస్ నేతలు ముమ్మరంగా ఏర్పాట్లు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు.ఈ సభలో 70 వేల మంది హాజరవుతారని,దాదాపు 30 ఎకరాలలో సభ,మరో 15 ఎకరాలలో పార్కింగ్ కోసం ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ సిహెచ్ మహేందర్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్,మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు దాయనంద్ యాదవ్,నాయకులు మద్దుల శ్రీనివాస్ రెడ్డి,రాజమల్లారెడ్డి,భాగ్యారెడ్డి,సత్యనారాయణ,సుదర్శన్,సురేందర్ గౌడ్, నాలుక యాదగిరి,సాకరబోయిన వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# రాజాసింగ్ వ్యవహారం తేలేనా

వర్గాన్ని వ్యతిరేకిస్తూ రాజాసింగ్ ఘాటు విమర్శలు చేశారు. ఓ వీడియో రిలీజ్ చేశారు. రాజాసింగ్ పార్టీ లైన్ దాటారని.. సస్పెండ్ ఎందుకు చేయవద్దో చెప్పాలని బీజేపీ హైకమాండ్ నోటీసులు జారీ చేసింది. నేరుగా కేంద్ర నాయకత్వమే రాజాసింగ్ పై వేటు వేయడంతో.. రాష్ట్ర నాయకత్వం ఏం చేయలేని పరిస్థితి ఏర్పడింది.ఎన్నికల షెడ్యూల్ రావడంతో బీజేపీ రాష్ట్ర నాయకత్వం గోషామహల్ పై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది చర్చనీయాంశంగా మారింది. బీజేపీ టికెట్ ఇవ్వకపోతే ఎన్నికల నుంచే తప్పుకుంటానని రాజాసింగ్ ఇటీవల తెలిపారు. కాగా ఆయనపై సస్పెన్షన్ ఎత్తివేత అంశంపై కేంద్ర మంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కేంద్ర పార్టీ చేతుల్లో ఉందని చెబుతున్నారు. రాజాసింగ్ పై సస్పెన్షన్ ఎత్తివేసినా ఆయన్ను అసెంబ్లీకి కాకుండా పార్లమెంట్ ఎన్నికల్లో అవకాశం కల్పించే అవకాశముందనే చర్చ జరుగుతోంది.గోషామహల్ నుంచి మరో నేతకు టికెట్ ఇవ్వాలని ఆలోచనలో హైకమాండ్ ఉన్నట్లు తెలుస్తోంది. రాజాసింగ్ ఎలా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది. గోషామహల్ నియోజకవర్గంలో ఉత్తరాదికి చెందిన వారు ఎక్కువగా ఉంటారు. ముస్లిం జనాభా కూడా ఎక్కువగానే ఉంటారు. హిందువులు మెజార్టీ కావడంతో మజ్లిస్ వ్యూహాత్మకంగా.. అభ్యర్థిని నిలబెట్టుకుండా బీఆర్ఎస్ కు మద్దతు ఇస్తూ వస్తోంది. తెలంగాణలో ఉన్న అతి చిన్న నియోజకవర్గాల్లో ఒకటి అయిన గోషామహల్ కు ఎమ్మెల్యే రాజాసింగ్ తిరుగులేని నేతగా మారారు. ఒక వేళ ఇండిపెండెంట్ గా పోటీ చేస్తే గట్టి పోటీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు.

ప్రభాత జయభేరి
jayabheridaily.com

▶▶ మొదటిపేజీ తరువాయి

## కూకట్ పల్లి సీటు మరీ హాట్

మాత్రం అంతర్గత కుమ్ములాటలు మొదలయ్యాయి. నేతలు టిక్కెట్లు తమకంటే తమకేనని, ఎవ్వరికీ వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. విడివిడిగా ఎవరికి వారే ప్రచారాలు చేసుకుంటున్నారు. ఇప్పటికే అక్కడ బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న మాధవరం కృష్ణారావు పాదయాత్రలు, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తూ ప్రచారం మొదలుపెట్టారు. అయితే ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపీ రాష్ట్ర నాయకత్వం మాత్రం కూకట్ పల్లి టికెట్ పంచాయితీపై మౌనంగా ఉన్నాయి.కూకట్ పల్లి నియోజికవర్గంలో కాంగ్రెస్, బీజేపీలను నమ్ముకొని పనిచేస్తున్న వారికి ప్రాధాన్యత, సరైన గుర్తింపు ఉండదంటున్నారు స్థానిక నాయకులు. స్థానిక నేతలకు కాకుండా స్థానికేతరులకు టికెట్ ఇస్తే తాము ఊరుకునేది లేదని హెచ్చరిస్తున్నారు. అవసరమైతే ప్రతిఘటన చేయడానికి కూడా వెనకడబోమని అధిష్టాలనకు గట్టి సంకేతాలు పంపుతున్నారు.కూకట్ పల్లి కాంగ్రెస్ అభ్యర్థిని తానే అంటూ టీపీసీసీ అధికార ప్రతినిధి శ్రీరంగం సత్యం గత కొన్ని రోజులుగా నియోజకవర్గంలో ప్రచారం చేసుకుంటున్నారు. మరోవైపు కాంగ్రెస్ కు సంబంధం లేని కొందరు వ్యక్తులు కాంగ్రెస్ గుర్తు, నాయకుల ఫొటోలతో ఈసారి టికెట్ తమకే అంటూ ప్రచారం కొనసాగిస్తున్నారు.అయితే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇప్పటి వరకు అభ్యర్థుల పట్ల పూర్తి స్థాయిలో స్పష్టత ఇవ్వలేదు. కాగా నియోజకవర్గంలో ప్రధానంగా ముగ్గురు పేర్లను అధిష్టానం పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే పార్టీ సామాజిక కోణంలో సేటిలేర్ వ్యక్తిని బరిలో దింపాలని ఆలోచిస్తుండగా దానికి స్థానిక నాయకత్వం మాత్రం సుముఖంగా లేనట్టు తెలుస్తోంది. తాము సిఫార్సు చేసిన నాయకుడిని మాత్రమే అభ్యర్థిగా ప్రకటించాలని స్థానిక నాయకత్వం నిరసన గళం వినిపిస్తుంది.అయితే సినీ నిర్మాత బండ్ల గణేష్ ఈసారి కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారనే వార్తలు వచ్చాయి. అయితే దానికి ఆయన ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ తాను ఈసారి ఎన్నికల్లో పోటీ చేయనని, రేవంత్ రెడ్డి తనకు అవకాశం ఇస్తానని చెప్పినా తనకు టికెట్ అవసరం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే తనకు ముఖ్యమన్నారు. ఈసారి కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా అధికారంలోకి వస్తుందంటూ ఆయన ధీమా వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టీతో పాటు బీజేపీలోనూ ఇలాంటి అంతర్గత కుమ్ములాటలే కొనసాగుతున్నాయి. మేడ్చల్ (అర్బన్) జిల్లా బీజేపీ అధ్యక్షుడు పన్నల హరీష్ రెడ్డి ఈసారి కూకట్ పల్లి టికెట్ ఆశిస్తున్నారు. ఆయనతో పాటు ఏకంగా అరడజను మంది టికెట్ ఆశావహులు ఉన్నారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఎవరికి వారే అభ్యర్థులుగా ప్రచారం చేసుకుంటూ నియోజకవర్గంలో తిరుగుతున్నారు. ఆశావహులకు ఎలాంటి స్పష్టత ఇవ్వకుండా వారి మధ్య పోటీని మరింత పెంచి నియోజకవర్గంలో టెన్షన్ వాతావరణం సృష్టిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. నియోజకవర్గంలో నేతల మధ్య సమన్వయం, ఎక్కువ మంది ఆశావహులు,అభ్యర్థులపై స్పష్టత తదితర కారణాల వల్ల రెండు జాతీయ పార్టీలు కూకట్ పల్లి స్థానాన్ని మొదటి విడతలో పెండింగ్ లో పెట్టే అవకాశం ఉంది. వచ్చే నెల మొదటి వారంలోపు అభ్యర్థుల ఎవరనేది స్పష్టత వచ్చే అవకాశం ఉందంటున్నాయి పార్టీ వర్గాలు.

## రెండేళ్లుగా వర్కింగ్ ఛార్జీలు పెండింగ్

సంబంధించి కృష్ణా జిల్లాలో 6.50 లక్షల టన్నులు, ఎన్టిఆర్ జిల్లాలో 1.60 లక్షల టన్నుల చొప్పున మొత్తం 8.10 లక్షల టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించింది. కృష్ణా జిల్లాలో 151 రైస్ మిల్లులు, ఎన్టిఆర్ జిల్లాలో 22 మొత్తం మిల్లుల్లో ఈ మొత్తాన్ని ప్రాసెస్ చేసి వచ్చిన బియ్యాన్ని ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా సమీపంలోని ఎఫ్‌సిఐ, పౌరసరఫరాల శాఖ గోదాములకు తరలించారు. రైస్ మిల్లర్లకు 202122, 202223 ఆర్థిక సంవత్సరాలకు వర్కింగ్ ఛార్జీలను ప్రభుత్వం విడుదల చేయలేదు. రెండు ఆర్థిక సంవత్సరాలకు కలిపి జిల్లాలోని రైస్ మిల్లులకు రూ.166.50 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి.మరో 45 రోజుల్లో 202324 ఆర్థిక సంవత్సరం ధాన్యం సేకరణ మొదలుకానుంది. ఆర్‌బికెల ద్వారా సేకరించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. బ్యాంక్ గ్యారెంటీ చూపిన రైస్ మిల్లర్లకు మాత్రమే ధాన్యం తోలడానికి పర్మిట్ ఇస్తారు. గంటకు ఒకటి నుంచి రెండు టన్నులు వర్కింగ్ సామర్థ్యం ఉన్న రైస్ మిల్లు రూ.50 లక్షలు, 6 నుంచి 10 టన్నుల సామర్థ్యం ఉన్న మిల్లు రూ.కోటి నుంచి రూ.3 కోట్ల వరకు బ్యాంక్ గ్యారెంటీలు చూపాలి. గత రెండు సీజన్ల వర్కింగ్ ఛార్జీలు ఒక్కో రైస్ మిల్లుకు సగటున రూ.40 లక్షల నుంచి రూ.కోటికిపైగా రావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో నగదు డిపాజిట్ చేసి బ్యాంక్ గ్యారెంటీలు చూపడం సమస్యగా మారుతోందని రైస్ మిల్లర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గంటకు మూడు టన్నులు పూర్తి సామర్థ్యంతో మర ఆడిన రైస్‌మిల్లుకు గత సీజన్‌లో నెలకు సగటున లక్ష రూపాయల వరకు కరెంటు బిల్లు వచ్చేది. ఈ ఏడాది 30 శాతం వరకు పెరిగి రూ.1.30 లక్షలు చెల్లించాల్సి వస్తోంది. దీనికితోడు ఇంధన సర్దుబాటు ఛార్జీల భారం పడుతోందని వాపోతున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ధాన్యం వర్కింగ్ ఛార్జీలు పెంచాలని రైస్ మిల్లర్లు కోరుతున్నారు.



## చంద్రబాబుకు డీహైడ్రేషన్.. క్లారిటీ ఇచ్చిన జైళ్లశాఖ డీఐజీ

**✍ జయభేరి, రాజమండ్రి అక్టోబరు 11**

ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్ట్ అయిన టీడీపీ అధినేత చంద్రబాబు ప్రస్తుతం రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్‌లో రిమాండ్‌లో ఉన్నారు.. అయితే, ఆయన స్వల్ప అస్వస్థతకు గురయ్యారని.. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో చంద్రబాబు డీహైడ్రేషన్‌కు గురయ్యారనే వార్తలు వచ్చాయి.. వేడి, ఉక్కబోత ఎక్కువగా ఉన్నట్టు ఆయనను మంగళవారం ములాకత్‌లో కలిసిన కుటుంబసభ్యులకు చెప్పినట్టు.. దీంతో వారిలో ఆందోళన మొదలైనట్టు సమాచారం.. అయితే, దీనిపై కోస్తాంధ్ర జైళ్ల శాఖ డీఐజీ కిరణ్ స్పందించారు.. చంద్రబాబుకి డీహైడ్రేషన్ కి గురైనట్లు వచ్చిన వార్తలు వాస్తవం కాదని కొట్టిపారేశారు..చంద్రబాబు ఆరోగ్యం విషయంలో ఇబ్బంది ఉంటే కచ్చితంగా నాకు సమాచారం వస్తుందన్నారు కోస్తాంధ్ర జైళ్ల శాఖ డీఐజీ రవి కిరణ్.. డీహైడ్రేషన్ కి గురైనట్లు వచ్చిన వార్తలు వాస్తవం కాదన్న ఆయన.. చంద్రబాబుకి కోర్టు గైడెన్స్ ప్రకారం సౌకర్యాలు కల్పిస్తున్నాం.. రోజుకి మూడు సార్లు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని స్పష్టం చేశారు. తనకు అనారోగ్యంగా ఉన్నట్లు కూడా చంద్రబాబు చెప్పలేదన్నారు.. ప్రోటోకాల్ ప్రకారం తమ పని తాము చేస్తున్నట్టు వెల్లడించారు కోస్తాంధ్ర జైళ్ల శాఖ డీఐజీ రవి కిరణ్. మరోవైపు.. రేపటి నుంచి నాలుగు రోజులు పాటు సెలవు పై వెళ్లనున్నారు రాజమండ్రి సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ రాహుల్.. దీంతో, ఇంఛార్జి సూపరింటెండెంట్‌గా డిప్యూటీ సూపరింటెండెంట్ రాజ్ కుమార్‌కి బాధ్యతలు అప్పగించారు ఉన్నతాధికారులు.

శోధించు.. శ్రమించు.. సాధించు.. అనే అంబేద్కర్ మాటలే ఆయన్ను ప్రజా జీవితంవైపు నడిపించాయి. అవమానాలు, అవహేళనలు, అడ్డంకులే పేదరికం నుంచి అసెంబ్లీ వైపు నడిపించేలా ప్రేరేపించేలా చేశాయి. ఇంతింతై వట్టుడింతై అన్నట్టుగా మట్టి పని చేసి, కాంట్రాక్టర్ గా మారి, ఆపై ఎమ్మెల్యేగా ఎన్నికై నియోజకవర్గ ప్రజలపై చెరగని ముద్ర ను వేసేలా చేశాయి. ఆయన ఎవరో కాదు.. అచ్చంపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు. ఇప్పటికే రెండుసార్లు ఎమ్మెల్యేగా తిరుగులేని విజయాలను అందుకున్న ఆయన ముచ్చటగా మూడోసారి బరిలోకి దిగబోతున్నారు. ఎత్తిపోతల పథకం తెచ్చి అచ్చంపేట ప్రజల కళ్లు కడుగుతానంటున్న గువ్వల బాలరాజు ఇంటర్వ్యూ మీకోసం...

# అచ్చంపేట గడ్డా.. గువ్వల అడ్డా





**✍ జయభేరి, అచ్చంపేట :**

**ఎమ్మెల్యేగా అచ్చంపేటకు ఎంతో చేసిన మీపై 'గువ్వల బాలరాజును గొడవల బాలరాజు'గా ఎందుకు ముద్ర వేశారు. ఇది ప్రతిపక్షాల కుట్రే అని అంటారా?**

నేను ఎప్పుడు ప్రజల్లో ఉండే వ్యక్తిని. ప్రజల కోసం పనిచేసే వ్యక్తిని. అందుకే నేను నియోజకవర్గాన్ని దాటి బయటకు వచ్చే సందర్భాలు చాలా తక్కువ. ఇంటర్వ్యూలు, మీడియాకు కూడా సమయం ఇవ్వడం చాలా తక్కువ. నేను చేసే అభివృద్ధిని చూసి పని కట్టుకొని ప్రతిపక్ష పార్టీల నేతలు విష ప్రచారం చేస్తున్నారు. ఇదంతా శుద్ధ తప్పు. కచ్చితంగా భవిష్యత్తే సమాధానం చెబుతుంది. నేనేంటో నా నియోజకవర్గ ప్రజలకు బాగా తెలుసు.

**డబ్బు సంపాదించాలనే కసి ఎందుకు మీలో వచ్చింది**

నాది పేద కుటుంబం. అమ్మా నాన్న కూలీలు. నేను పెరిగిన వాతావరణం, చూసిన పరిస్థితులు నన్ను ఉన్నతంగా మార్చేలా చేశాయి. నాతోపాటు చదువుకున్నవాళ్లంతా ఎవరికి సరైన టాలెంట్ లేకున్నా వివిధ హోదాల్లో రాణించారు. సొసైటీ పట్ల క్లారిటీ ఉన్నా నేను ఏదైనా చేయాలనుకున్నా. అందుకే నేను కూడా కష్టపడి ఎన్నో పనులు చేశా. అంకితభావం, లక్ష్యంతో ముందుకుసాగినా కాబట్టే నేను ఈరోజు ఎమ్మెల్యేగా రాణించాగలిగస్తున్నా.

**రాజకీయాల్లోకి రావడానికి ప్రధాన కారణం**

నా చిన్నతనంలో క్షణిక అవేశంలో మా బంధువు చంపబడ్డాడు. ఆసయమంలో అందుకు గల పరిస్థితులు ఎమిటో అనేది నాకు పూర్తిగా తెలియదు. కానీ చంపిన వ్యక్తిని గ్రామ సర్పంచ్ వెనుకేసువచ్చాడు. అప్పుడే నాకు పొలిటికల్ పవర్ ఎంటో అర్థమైంది. అధికారాన్ని అడ్డంగా వాడుకోకుండా సరైన విధంగా వాడుకోవాలని ఆరోజే డిసైడ్ అయ్యా. ఈ ఘటననే నన్ను చట్ట సభల్లో తీసుకొచ్చేలా పనిచేసింది.

**కూలీ కుటుంబంలో పుట్టిన మీరు కాంట్రాక్టర్ గా ఎలా మారారు?**

నాది పేద కుటుంబం అన్న సంగతి అందరికీ తెలిసిందే. నాన్న చేసిన పనిని చాలా దగ్గర చూశాను. పరిస్థితులను అర్థం చేసుకున్నా.. అందుకే పనిని ఇతరులకు భిన్నంగా పనిచేయాలనుకున్నా. నాన్నలాంటి కార్మికుల సాయంతో కాంట్రాక్టర్ గా మారా. చేసేది మట్టి పని అయినా నా సొంత క్రిడబిలిటీతో ముందుకు వెళ్లాను. కాబట్టే నేను కాంట్రాక్టర్ గా రాణించాగలిగాను. అప్పట్లో జీబీఆర్ ఎంటో ఏమిటో ప్రజలకు అర్థమైంది.

**కేసీఆర్ ద్రుష్టిని ఎలా ఆకర్షించారు?**

అనాడు దళిత వర్గం కోసం పనిచేసిన వ్యక్తి అంబేద్కర్ అయితే.. ఈనాడు వాళ్ల కోసం ఎన్నో పథకాలు పెట్టిన నేత కేసీఆర్. నేను యూత్ గా ఉన్నప్పుడే కేసీఆర్ ఆదర్శాలకు ఆకర్షితుడినయ్యాను. ఉద్యమ పార్టీ కనుక బీఆర్ఎస్ లో చేరాను. బీఆర్ఎస్ తోనే నా కల నెరవేరుతుందని భావించాను. వలస కూలీ బిడ్డగా అర్థం చేసుకొని బీఆర్ఎస్ పార్టీలో చేరాను. కేసీఆర్ నన్ను గుర్తించి రాజకీయాల్లోకి ఆహ్వానించారు. ఎంపీగా ఓడినప్పటికీ ఎన్నో గుణపాఠాలు నేర్చుకున్నా. ఆ తర్వాత ఫీనిక్స్ పక్షిలా అచ్చంపేట ఎమ్మెల్యే గెలిచి బలంగా పునరాగమనం చేశా.

**మీరు కులం కార్డ్ కు దూరంగా ఉంటారట.. ఎందుకు?**

నేను స్వతహాగా అంబేద్కర్ అభిమాని అయినప్పటికీ చిన్నప్పట్నుంచే కులాలు, మతాలు అంటే ఇష్టం ఉండేది కాదు. ఇతర పార్టీల నాయకులు కుల, మతం అడ్డం పెట్టుకొని రాజకీయ ప్రలోభాలకు పాల్పడ్డారు. నేను కూడా కులం రాజకీయం చేస్తే కొంత వరకు లబ్ధి పొందవచ్చు. కానీ ఆ విజయాలను తాత్కాలికమే అవుతాయి. నేను గతంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా నిలబడినా అన్ని వర్గాల ప్రజలకు నాకు అండగా నిలిచారు.

**మూడోసారి గువ్వల బాలరాజునే ఎందుకు గెలిపించాలి అంటే మీరు ఏం చెబుతారు?**

నేను సాధించిన అభివృద్ధి, అచ్చంపేట లిఫ్టు ఇరిగేషన్, 24 గంటల మధ్య ప్రజల మధ్య ఉండటం, దళిత బంధు, • అచ్చంపేట ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయడం, అచ్చంపేట నియోజకవర్గంలో 99 శాతం గ్రామాలకు బీటీ రోడ్లు వేయించడం లాంటివి నన్ను గెలిపిస్తాయి.

### సాధించిన విజయాలు

- అచ్చంపేట రెవెన్యూ డివిజన్ ఏర్పాటు.
- అచ్చంపేట నియోజకవర్గంలో 90 కొత్త గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయడం.
- అచ్చంపేట నియోజకవర్గంలో తండాలను గ్రామపంచాయతీలుగా చేయడం.
- కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించడం.
- అచ్చంపేట ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయడం.
- అచ్చంపేట ప్రాంతానికి సాగునీటి ప్రాజెక్టులు తీసుకురావడం.
- మొదటిసారి అచ్చంపేట మున్సిపల్ ఎన్నికల్లో 20 సీట్లు కి 20 సీట్లు సాధించడం.
- అచ్చంపేట నియోజకవర్గంలో 99 శాతం గ్రామాలకు బీటీ రోడ్లు వేయించడం.
- అచ్చంపేటలోనీ లింగాల చౌరస్తాలో ప్రధాన రోడ్డును వెడల్పు చేయడం.
- ఎప్పుడు ప్రజల మధ్యనే ఉండడం ప్రజలకు మాట ఇస్తే తప్పని వ్యక్తిగా ప్రజలలో మంచి పేరు సంపాదించడం.
- ముక్కుసూటిగా వ్యవహరించడం, పేద ప్రజల సమస్యల పట్ల సామాజిక కోణంలో ఆలోచించడం, ఎంత పెద్ద సమస్య అయినా ధైర్యంగా నిలబడి పరిష్కరించే తత్వం.
- ప్రజల సమస్యలను తన నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే తత్వం.
- ప్రతిపక్షాలకు దీటుగా సమాధానాలు ఇవ్వడంలో రాకెట్ స్పీడ్ తో స్పందించే తత్వం.

### మళ్లీ బాలరాజుదే విజయం

**– గువ్వల అమల**

అందరూ.. గువ్వల బాలరాజు కథ అయిపోయింది అంటున్నారు.. కానీ అసలు కథ ఇప్పుడు మొదలైందని గువ్వల బాలరాజు భార్య అమల అన్నారు. 2008లో వీర తిలకం దిద్ది పంపించానని తెలిపిన అమల.. ఆ తర్వాత మునుగోడుకు అక్కడి నుంచి ప్రగతిభవన్‌కు పంపించాన్నారు. ఢిల్లీకి కూడా పంపించేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. తన వెనుక ఎంతో మంది ప్రజలున్నారని.. అంతకు మించి సింహం లాంటి భర్త ఉన్నాడని తెలిపారు. అస్సలు భయపడేది లేదని.. ఎంత మంది ఎన్ని రకాలుగా బెదిరించినా బెదిరేది లేదన్నారు. జనాల అడుగుల్లో అడుగేసే వ్యక్తి అనే సీఎం కేసీఆర్ గువ్వల బాలరాజును ఎంచుకున్నాడని తెలిపారు. "నా కంటి నుంచి చుక్క రానివ్వడు నా భర్త. నా నోటి వెంట వచ్చేది నవ్వు మాత్రమే. బయట ఎంత ఉగ్రరూపాన్ని చూపించినా నా దగ్గరికి వచ్చే వరకు నవ్వు మాత్రమే కన్పిస్తది. ఎవరెన్ని కుట్రలు చేసినా మళ్లీ గెలిచేది గువ్వల బాలరాజునే" అని అమల తెలిపారు.



### నల్లమల కోసం గువ్వల పోరాటం

నల్లమల ఇప్పుడు 7 జిలాల్ల పరిధిలో విస్తరించిన అత్యంత సారవంతమైన అటవీ ప్రాంతం. దక్షిణ భారతదేశానికి ప్రకృతి సహజసిద్ధంగా రక్షణ కల్పిస్తున్నఎత్తైన నల్లమల కొండలు, గుట్టలు, దట్టమైన అడవులతో ఉన్న ప్రాంతం. అడవి జంతువుల నివాసానికి అత్యంత అనువైన ప్రాంతం. పెంపుడు జంతువులకు, మానవాళికి ఇతర పశుపక్షాదులకు కన్నతల్లి ఈ నల్లమల. ఆదివాసీలకు, ఆదివాసేతర ప్రజలకు జీవనాధారం ఈ పీఠభూమి. అందుకే ఎమ్మెల్యే బలరాజు నల్లమలలో యూరేనియం తవ్వకాలను అడ్డుకోగలిగారు. కేసీఆర్ సాయంతో ఎన్నో పోరాటలు చేసి సేవ్ నల్లమల పేరుతో అటవీ పరిరక్షించాడు. గువ్వల పోరాటంతో నల్లమల ఇప్పుడు పచ్చగా ఉంది.



# అభివృద్ధే అస్త్రాలుగా

## ఎన్నికల సమరాంగణంలోకి సీఎం కేసీఆర్

**సిద్దిపేట, అక్టోబర్ 11 :**

రాష్ట్రంలో ఎన్నికల నగారా మోగింది. ఇప్పటికే 115 మంది అభ్యర్థులను ఒకేసారి ప్రకటించిన బీఆర్ఎస్ విపక్షాలకు అందనంత దూరంలో నిలచింది. ఇక అసలు సిసలైన పోరాటాన్ని మొదలు పెడుతున్నది. ప్రత్యర్థులను చిత్తుచేసేలా రణగర్జన వినిపించబోతున్నది. అభివృద్ధే అస్త్రాలుగా సీఎం కేసీఆర్ ఎన్నికల సమరాంగణంలోకి అడుగు పెట్టనున్నారు. ఇప్పటికే ప్రచార వ్యూహాన్ని ఖరారుచేశారు. ఈ నెల 15న ఎన్నికల ప్రచార శంఖారావాన్ని పూరించనున్నారు. తొలి విడతలో భాగంగా 17 రోజుల్లో 42 నియోజకవర్గాలను చుట్టిరానున్నారు. ఇందులో భాగంగా ఈ నెల 17న సిద్దిపేటలో ప్రచారం చేయనున్నారు. ప్రగతిప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తారు. నేపథ్యంలో సభా స్థలిని మంత్రి హరీశ్ రావు పరిశీలించారు.

అధికారులు సలహాలు, సూచనలు అందించారు.స్వరాష్ట్రంలో జరిగిన రెండు ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రచార పర్వాన్ని హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి ప్రారంభించినట్టే ఈ సారీ అక్కడి నుంచే ప్రారంభించనున్నారు. తొలి విడతగా 17 రోజుల్లో 42 నియోజకవర్గాలను చుట్టే బాధ్యతను కేసీఆర్ నెత్తికెత్తుకున్నారు.

17 రోజుల షెడ్యూల్‌లో నవంబర్ 9న రెండు నియోజకవర్గాల్లో నామినేషన్లు దాఖలుచేసి సభల్లో పాల్గొంటారు. 15వ తేదీన హుస్నాబాద్ సభతో ప్రచారం జోరు మొదలు కానున్నది. 15 నుంచి 18వ తేదీ వరకు 5 నియోజకవర్గాల్లో సభలు నిర్వహిస్తారు. దసరా పండుగ తర్వాత 26 నుంచి తిరిగి ప్రచారం ప్రారంభిస్తారు.



మనమెంతో మనకంత - మీరెంతో మీకంత

# ఆదార్ పార్టీ

ALLIANCE OF DEMOCRATIC REFORMS PARTY

చపాతి రోలర్
గుర్తుకే మన ఓటు

VOTE FOR
CHAPATI ROLLER



బీసీ ముఖ్యమంత్రి

బీసీలకు 50 శాతం సీట్లు

మహిళలకు 33 శాతం సీట్లు

రైతు సంక్షేమ ప్రభుత్వం

ఉచిత విద్య, వైద్యం, న్యాయం

నిరుద్యోగులకు ఉపాధి హామీ



మీ ఓటుతోనే రాజ్యాధికారం సాధ్యం

Dr. ESR
M.Sc., B.Ed., LL.M., Ph.D.
PRESIDENT

www.adrparty.org Ph: 9246503889





# అక్క చెప్పింది చేస్తా


'ప్రేమించిన వాడికోసం ఎంటి త్యాగానికైనా వెనుకాడని అమ్మాయిగా ఇందులో కనిపిస్తా. ఇందులో నా పాత్ర పేరు సార. మార్వాడీ అమ్మాయిని. తొలి సినిమాకే ఇంతటి మంచి పాత్ర దొరకడం నా అదృష్టం' అని అందాలభామ నూపుర్ సనన్ ఆనందం వ్యక్తం చేసింది. రవితేజ కథానాయకుడిగా రూపొందుతున్న చిత్రం 'టైగర్ నాగేశ్వరరావు'. వంశీ దర్శకుడు. అభిషేక్ అగర్వాల్ నిర్మాత. ఈ పాన్ ఇండియా చిత్రం ఈ నెల 20న విడుదల కానుంది. ఈ సందర్భంగా నూపుర్ మీడియాతో ముచ్చటించింది. ' కాశ్మీర్ ఫైల్స్, కార్తికేయ2 లాంటి పాన్ ఇండియా సినిమాలు ఈ సంస్థనుంచే వచ్చాయి. అలాంటి సంస్థనుంచి వస్తున్న సినిమా నాకు లాంచింగ్ ప్రాజెక్ట్ కావడం అదృష్టంగాక మరేంటి? దర్శకుడు వంశీ నా పాత్రకోసం దాదాపు 200మందిని ఆడిషన్స్ చేసి, చివరకు నన్ను ఎంపిక చేశారు. దాంతో నాపై నాకు కాన్ఫిడెన్స్ పెరిగింది.' అంటూ చెప్పుకొచ్చారు నూపుర్. దర్శకుడు ఎంతో రీసెర్చ్ చేసి, తీసిన సినిమా ఇదని, వంశీ క్లారిటీ ఉన్న దర్శకుడని నూపుర్ అన్నారు. రవితేజ గురించి మాట్లాడుతూ 'ఈ సినిమా ఓకే అవ్వగానే రవితేజగారి సినిమాలన్నీ చూశాను. ఆయన నిజంగా మాస్ మహారాజా.. నోడౌట్. రవితేజగారి టైమింగ్ అద్భుతం. లొకేషన్లో చాలా సపోర్ట్ చేశారు' అని చెప్పారు. తన సోదరి కృతి సనన్ గురించి చెబుతూ 'అక్క కెరీర్ కూడా తెలుగు నుంచే మొదలైంది. నేను హీరోయిన్ అవ్వాలనుకుంటున్నానని అక్కకు తెలియగానే ఒకేమాట చెప్పింది. 'ఎక్కడైనా సారే.. నువ్వు నీలా ఉండు' అని. అదే అనుసరిస్తా' అన్నారు నూపుర్..

# నాలో సీతను చూసినందుకు థాంక్స్

'డైరెక్టర్ నితేష్ తివారీ నాలో సీతమ్మని చూశారనే ఫీలింగ్ చాలాబావుంది. నిజంగా ఇది అరుదుగా దొరికే అదృష్టం' అంటూ ఆనందం వ్యక్తం చేసింది అందాలభామ సాయిపల్లవి. త్వరలోనే వెండితెరపై ఆమె మహాసాధ్వి సీతగా కనిపించనున్న విషయం తెలిసిందే. తనకు ఈ పాత్ర దొరకడంపట్ల సాయిపల్లవి చెన్నయ్‌లోని ఓ ప్రైవేటు కార్యక్రమంలో ఆనందం వ్యక్తం చేసింది. ' ఎప్పుడెప్పుడు షూటింగ్‌కి పిలుస్తారా.. అని ఎదురుచూస్తున్నాను. ఇది నాకో ఛాలెంజ్. ఎందుకంటే లెజెండ్రీ ఆర్టిస్టులు చేసిన పాత్ర అది. వారు చేసిన దాంట్లో టెన్ పర్సంట్ చేసినా బాగా చేసినట్టే. త్వరలోనే కథ వినడానికి ముంబాయ్ వెళ్లబోతున్నాను. రామాయణం అందరికీ తెలిసిందే. అయితే నితేశ్ రామాయణాన్ని వినడానికి ఆతృతగా ఉన్నా. ఇండియన్ స్క్రీన్‌పై చాలా రామాయణాలు వచ్చాయి. కానీ వాల్మీకి రామాయణాన్ని ఎవరూ పరిపూర్ణంగా చెప్పలేదు. ఈ సినిమా ఆ లోటును తీరుస్తుందనే ఆశతో ఉన్నాను. మరోసారి నితేశ్‌గారికి థాంక్స్. నాలో సీతమ్మని చూసినందుకు' అంటూ సంతోషం వ్యక్తం చేసింది సాయిపల్లవి.

# ప్రశ్నించే 'యూనివర్సిటీ'

'పేపర్ లీకేజ్ అనేది విద్యావ్యవస్థకు పట్టిన గ్రహణం. గ్రూప్ 1, గ్రూప్ 2 లాంటి పరీక్షల్లోనూ పేపర్ లీకేజ్‌లు. ఇలా అయితే విద్యార్థుల భవితవ్యం ఏమవ్వాలి? నిరుద్యోగులు ఎన్నిసార్లు పరీక్షలు రాయాలి? ఈ ప్రశ్నలకు సమాధానమే నా 'యూనివర్సిటీ'' అన్నారు ఆర్. నారాయణమూర్తి. స్వీయ దర్శకత్వంలో ఆయన నటించి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 13న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ సినిమాను హైదరాబాద్‌లోని ప్రసాద్‌ల్యాబ్‌లో ప్రత్యేకంగా ప్రదర్శించారు. ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ కంచె ఐలయ్య, ఐఏఎస్ అధికారి ఆకురాతి మురళి, బీసీ నాయకులు జాజుల శ్రీనివాస్‌గౌడ్, దర్శకుడు అనిల్ రావిపూడి తదితరులు ఈ చిత్రాన్ని వీక్షించారు. ఇది విద్యార్థులేకాదు, తల్లిదండ్రులు కూడా చూడాల్సిన సినిమా అని హరగోపాల్ అన్నారు. ప్రభుత్వ విద్యారంగం బలోపేతమైతే, ప్రైవేటు విద్యారంగం కుదేలవుతుందని, ఫీజులకోసం తల్లిదండ్రుల్ని పీల్చిపిప్పిచేసే ఈ దారుణాలకు తెరపడుతుందని కంచె ఐలయ్య అభిప్రాయపడ్డారు. విద్య, పని రాజ్యాంగం మనకిచ్చిన హక్కని, దానికోసం ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఐఏఎస్ అధికారి ఆకురాతి మురళి అన్నారు. ఇంకా జూలూరి గౌరీశంకర్, పాశం యాదగిరి, సుద్దాల అశోక్‌తేజ, జయరాజ్, ప్రొఫెసర్ లక్ష్మణ్, ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, ప్రొఫెసర్ కాశిం, ఇంకా బి.సి నాయకులు గణేశాచారి, దర్శకులు కాశీవిశ్వనాత్, వైఎస్ కృష్ణేశ్వరరావు ఇంకా అనేక విద్యార్థి సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# హే.. బుజ్జి బంగారం..

పంజా వైష్ణవ్ తేజ్, శ్రీలీల జంటగా నటిస్తున్న పూర్తి ఫ్యామిలీ, యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఆదికేశవ'. శ్రీకాంత్ ఎన్.రెడ్డిని దర్శకుడిగా పరిచయం చేస్తూ సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా కోసం జి.వి.ప్రకాశ్ స్వరాలందించిన 'సిత్తరాల సిత్రావతి' పాట ఇటీవల విడుదల చేస్తే ఆ పాట విపరీతంగా ఆదరణ పొందుతున్నది. ఈ నేపథ్యంలోనే ఈ రోజు మరోపాటు మేకర్స్ విడుదల చేశారు. ఇది పూర్తి రొమాంటిక్ మెలోడి సాగ్. 'హే బుజ్జి బంగారం..' అని సాగే ఈ పాట సంగీత ప్రియులను ఆకట్టుకుంటుందని మేకర్స్ నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలావుంటే ఈ పాటలో శ్రీలీల, వైష్ణవ్‌తేజ్ డాన్స్ మూమెంట్స్ వైరల్‌గా మారి, ప్రేక్షకుల మెప్పును పొందుతున్నాయని తెలుస్తు నవది. రామజోగయ్యశాస్త్రి రాసిన ఈ పాటను అర్మాన్ మాలిక్, యామిని ఘంటసాల ఆలపించారు. నవంబర్ 10న ఈ చిత్రం విడుదల కానుంది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com